జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

## నిజామాబాద్

గురువారం 30 మే 2024 పేజీలు 8



## నాసిరకం విత్తనాల నిర్మూలన పై రైతులకు
# అవగాహన సదస్సు

సిరికొండ, మే 29 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండలంలోని కుర్దుల్ పేట్ గ్రామంలో నాసిరకం విత్తనాల నిర్మూలన మరియు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో రైతులు విత్తనాలను లైసెన్సు ఉన్న డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని, విత్తనాలను కోనుగోలు చేసిన రశీదు మరియు ఖాళీ సంచులను పంట కాలం ముగిసేవరకు రైతులు తమ వద్ద భద్రపరచుకోవాలని తెలిపారు.

మిగతా 2లో...

## నకిలీ విత్తనాలు అమ్మితే
# లైసెన్స్ రద్దు చేస్తాం




**రెంజల్ ప్రజా జ్యోతి మే 29 :**
రెంజల్ మండలంలో ఉన్న సీడ్స్ లైసెన్స్ కలిగిన వారు నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వారి యొక్క లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. రైతులు పండించే పంట విత్తనాలు మరియు మందులు కానీ నకిలివి అమ్మినట్లు రుజువైతే సీడ్స్ యజమాని మరియు ఫర్టిలైజర్ యజమాని యొక్క లైసెన్స్ లను రద్దు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు నకిలీ మందులు అమ్మవద్దని వారికి తగిన సలహాల సూచనలను చేసి విత్తనాలను, మందులను విక్రయించుకోవాలన్నారు. మండలంలో 19 సీడ్స్ లైసెన్సులు ఉన్న వారిలో కేవలం ఏడుగురు డీలర్స్ మాత్రమే సీడ్స్ విక్రయం చేయడం జరుగుతుందని వారి వద్దనే కొనుగోలు చేసుకోవాలని అన్నారు.

మిగతా 2లో...



# యంత్రలక్ష్మి అమలేదీ?

- విత్తనాలు వేసే యంత్రం
- 2018 నుంచి సబ్సిడీలను నిలిపివేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న రైతులు - కూలీల డిమాండ్‌తో సాగులో పెరుగుతున్న ఖర్చులు
- సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించాలంటున్న అన్నదాతలు

**నిజామాబాద్ మే 28:** వ్యవసాయం ఆధునికీకరణలో భాగంగా సాగులో యంత్రాల వినియోగాన్ని పెంచితే రైతుకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం యంత్రలక్ష్మి పథకాన్ని అమలుచేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు, బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా 2018వరకు రైతులకు సబ్సిడీపై యంత్రాలను అందజేసింది. దీని వలన వ్యవసా యంలో కూలీల కొరతను నివారించడంతో పాటు పెట్టుబడి రూపంలో చేసే కూలీల ఖర్చును రైతులకు ఆదా చేయడానికి ప్రభుత్వం యంత్రాలను అందించేంది. ఎస్సీ ఎస్టీలకు 90శాతం, ఇతరులకు 50శాతంతో యంత్రపరికరాలను అందించేంది. దీంతో వ్యవసాయంలో సమయం ఆదా కావడంతో పాటు కూలీలకు అయ్యే ఖర్చును ఆదా చేసేది. జిల్లాలో 1,96,780 మంది రైతులు ఉన్నారు.

**ఆరేళ్లుగా ఎదురు చూపులు**

వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు కోసం రైతులు ఆరేళ్లుగా ఎదురు చూస్తున్నారు. వ్యవసాయం చేసేందుకు ట్రాక్టర్లతో పాటు పొలం దున్నటానికి కల్టివేటర్, రోటోవేటర్, ఫవర్ టిల్లర్, ఫవర్ వీడర్, విత్తనాలు వేసే యంత్రాలు, పురుగు మందులను పిచికారి చేసే పంపులు, వరినాట్లు వేసే యంత్రాలు, వరి కోసే యంత్రాలు, ఇనుప నాగళ్లు, గుంటికలు సబ్సిడీపై అందించేవారు. దీంతో చాలా మంది రైతులు వీటిని పొందేందుకు వ్యవసాయ కార్యాలయానికి క్యూ కట్టేవారు. అదేవిధంగా వ్యవసాయానికి అవసరమయ్యే విత్తనాలు, టార్పాలిన్ కవర్లు, డ్రిప్ పైపులు, స్ప్రింక్లర్లు సబ్సిడీపై అందించేవారు. ఆరేళ్లుగా వీటిని ప్రభుత్వం అందించకపోవడంతో రైతులు వేలు, లక్షల్లో ఖర్చుచేసి తెచ్చుకోవాల్సి వస్తోంది.

నిరుపేద రైతులు పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించలేక ఈ యంత్రాల జోలికే వెళ్లడం లేదు. 2018కు ముందు ప్రభుత్వం నార్మల్ స్టేట్ ప్లాన్ (ఎన్ఎస్‌పీ)తో పాటు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం నిధులతో యాంత్రీకరణ పథకం అమలు చేసేవారు. గత ప్రభు త్వం యాంత్రీకరణ పథకానికి నిధులు కేటాయించినప్పకీ పథకాన్ని అమ లు చేయలేదు. రైతులు మాత్రం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగానే సబ్సి డీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

